1993 నుంచి 2013 వరకు వెలువడిన **నడుస్తున్న చరిత్ర** కు నేటి రూపం

సంపుటి : 5
సంచిక : 4
పుటలు : 52

రు. 20 లు

తెనాలి

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

నుడి నాడు నెనరు

జూన్ 2019



కందుకూరి వీరేశలింగం కాలంలో –
ఇప్పటికి వందేళ్లకు ముందు –
మనలో గూడుకట్టి వున్న సామాజిక
దురాచారాలకంటె ఇప్పటి దుష్ట సంస్కృతి
మరింత భయంకరంగా,
ప్రమాదకరంగా ఉంది.
నాటికీ నేటికీ ప్రధాన బలిపశువులు
స్త్రీలూ, పిల్లలూ.
మొత్తం సమాజాన్నే సవ్యమార్గం
పట్టించడంకోసం ఉద్యమాలు సాగాల్సిన
అక్కర నేడు మరింతగా ఉంది.
ఈ పరిస్థితులలో మనం
నిత్య సమరశీలి వీరేశలింగంగారి
వర్ధంతిని జరుపుకొంటున్నాం.
మరణించి వందేళ్లు గడచినా
మనలను ఇప్పటికీ ముందుకు ఉరికించే
స్ఫూర్తి 'కందుకూరి వీరేశలింగం'




"సొతంత్రకాల సదువులు"
ధారావాహిక
–నంద్యాల నారాయణరెడ్డి

మందుచీటీ (కథానిక)
– సమ్మెట ఉమాదేవి

ఇకపై తెలుగు మాధ్యమంలో
చదువులుంటాయా?!
– నూర్‌బాషా రహంతుల్లా

తెలుగు జానపదభాష పరిణామాలు
– పులికొండ సుబ్బాచారి

## జాతి మనుగడకే సవాలుగా మారిన ప్రభుత్వాల భాషావిధానం

◆ తెలుగు అభివృద్ధి, సాధికారతల కోసం...
◆ తెలుగు భాషోద్యమ నిర్మాణం కోసం...
◆ ఆంధ్ర, తెలంగాణ, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ ఉన్న తెలుగువారి కోసం...

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

సంపాదకుడు : డా॥ సామల రమేష్‌బాబు 9848016136

తోడ్పాటు : డా॥ గారపాటి ఉమామహేశ్వరరావు, డా॥ వెన్నిసెట్టి సింగారావు, డా॥ సుందర్ కొంపల్లి, రహ్మానుద్దీన్ షేక్, సరస్వతుల రామనరసింహం(సరసి), తమ్మా శ్రీనివాసరెడ్డి



జూన్ 2019

**రచయితలకు సూచనలు**

తెలుగు భాష, సాహిత్యం,సాంస్కృతికతలతో పాటు తెలుగువారి చరిత్రకూ, సంస్కృతికీ, సాధికారతకూ, ప్రగతికీ చెందిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై రచనలకు స్వాగతం. వ్యాసం, కథ, వచన కవిత, పాట –రచనను ఏ రూపంలో నైనా పంపవచ్చు.

1. వ్యాసాలు ముద్రణలో 1 నుండి 3 పుటలకు మించకూడదు. కథ 3 పుటలకు మించకూడదు. కవితలు 20 నుంచి 30 పంక్తులకు మించకూడదు. విమర్శలు విష యం పైనే ఉండాలి గాని వ్యక్తులపై గురిపెట్టి చేయరాదు. సరళమైన తెలుగులో వ్రాయాలి.

2. రచనలను యూనికోడ్‌లో గాని, అనుఫాంట్స్‌లో గాని టైప్ చేసి పి.డి.ఎఫ్ మరియు పి.ఎం.డి. రెండింటిలోనూ పంపాలి. లేదా ఎ4 సైజు కాగితంపై వ్రాసి, స్కాన్ చేసి *editorammanudi@gmail.com* కు పంపాలి. కొరియర్ / రిజిష్టర్డ్ / సాధారణ పోస్టులో కూడా పంపవచ్చు.

3. రచనతో పాటు పోస్టల్ చిరునామా, ఫోన్ నంబరు, ఉంటే ఇ–మెయిల్ చిరునామా కూడా ఇవ్వాలి. ఈ వివరాలు లేని రచనల్ని తీసుకోలేము.

4. రచన స్వంతమేనని, ఇతర పత్రికల కుగాని, ఇంటర్నెట్ పత్రికలకుగాని పంప లేదని, ఇంతవరకు ఎక్కడా ప్రచురణ కాలేదని హామీ పత్రాన్ని తప్పనిసరిగ పంపాలి. ముం దుగా సోషల్ మీడియాలో పెట్టిన రచనలను ప్రచురణకు స్వీకరించ లేము.

వలగూడు (ఇంటర్నెట్)లో *www.ammanudi.org* చూడండి.

**లోపలి పుటలలో....**


| | | | |
|---|---|---|---|
| **సంపాదక హృదయం:** | జాతి మనుగడకే సవాలుగా మారిన ప్రభుత్వాల... | | **05** |
| **ఇంటర్నెట్ :** | 'భారతీయ భాషల్లో ఇంటర్నెట్.... | **రహ్మానుద్దీన్ షేక్** | **07** |
| **తెలుగు చదువులు :** | ఇకపై తెలుగు మాధ్యమంలో.... | **నూర్‌బాషా రహంతుల్లా** | **09** |
| **భాష పరిణామం :** | తెలుగు జానపదభాష.... | **ఆచార్య పులికొండ సుబ్బాచారి** | **13** |
| **భాష ప్రగతి :** | సాహిత్యం సమాజం... | **డా॥పి. శివరామకృష్ణ (శక్తి)** | **19** |
| **ముఖచిత్ర కథనం :** | నవయుగ వైతాళికుడు... | **సన్నిధానం నరసింహశర్మ** | **21** |
| **వయోజన విద్య :** | 1951 నుండి దేశంలో... | **వై. ఇంద్రాణి** | **24** |
| **శతక సాహిత్యం :** | మాత్సర్యభావోన్మత్తులలో సౌమనస్యం... | **వి.నాగరాజ్యలక్ష్మి** | **32** |
| **సాహిత్యం :** | ఉత్పత్తి కులాల కథలు... | **డా॥బి.నాగశేషు** | **35** |
| **వారసత్వ విజ్ఞానం :** | ఆదివాసీ ప్రాంతాల్లోని వివిధ రకాల... | **లయ** | **37** |
| **పుస్తక సమీక్ష :** | రాయలసీమ మాండలిక పదపరిమళం | **ఎమ్.వి.శాస్త్రి** | **47** |
| **గ్రంథాలయం :** | | | **49** |
| **విద్యారంగం :** | ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్లక్ష్యం వలన.... | | **50** |

**భాషోద్యమ కథానిక :**

| | | | |
|---|---|---|---|
| | మందుచీటీ | **సమ్మెట ఉమాదేవి** | **29** |

**ధారావాహిక :**

| | | | |
|---|---|---|---|
| | సొతంత్రకాల సదువులు | **నంద్యాల నారాయణరెడ్డి** | **41** |


రేఖాచిత్రాలు: **పావులూరి చిదంబరేశ్వరరావు**

వ్యంగ్యచిత్రాలు: **సరసి**

కంప్యూటరీకరణ : **లంకె జనార్దన్**

**'అమ్మనుడి'లో ప్రచురణకై వార్తలు, ఫోటోలు, రచనలను కొందరు వాట్సప్ (WhatsApp) లో పంపుతున్నారు. వాటిని ప్రచురణకు స్వీకరించలేము. దయచేసి కొరియర్‌లో / రిజిస్టర్డ్ పోస్టులో, లేదా editorammanudi@gmail. com కు పంపించండి. – సంపాదకుడు**

రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా:

సంపాదకుడు: **అమ్మనుడి**, జి–2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం,విజయవాడ–520004.

కార్యాలయం : *0866-2439466* సంపాదకుడు : *9848016136* *e-mail* : editorammanudi@gmail.com

రచయితల అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

రహ్మానుద్దీన్ షేక్
94930 35658

# భారతీయభాషల్లో ఇంటర్నెట్ : కొన్ని గణాంకాలు

ఈ మధ్య ప్రతి ఒక్కరు తమని తాము నిత్య విద్యార్థులమని పిలిపించుకోవటాన్ని ఇష్టపడుతున్నారు. అదొక పోకడగా తయారయింది.

బడికి వెళ్ళే పిల్లలు బడిలో నేర్చుకోలేని సంగీతమో, ఆటపాటలో, నృత్యమో. క్రీడలో, అబాకస్ లాంటి ఉన్నతస్థాయి విషయాలో బడి బయట అదే పనిగా నేర్చుకుంటున్నారు.

ఉద్యోగస్తులు, గృహిణులు, పెద్దవాళ్ళు – తాము విద్యార్థి దశలో నేర్చుకోలేక పోయిన కళనో, ఆటనో, రచనావ్యాసంగమో కొత్తగా నేర్చుకుంటున్నారు.

ఈ విధంగా ఏదోటి అందుబాటులో ఉన్నది నేర్చుకుందాం అనే భావన నిన్నటి కన్నా నేడు అధికమయింది. పుస్తకాలతో అనుబంధాలు ఏదో ఒక విధాన పెరుగుతున్నాయి. ఆహ్లాదం కోసం కథలో, నవలలో, ముద్రిత పుస్తకాలు కొని చదవటం, ఈబుక్స్ రూపంలో కంప్యూటర్లలో, మొబైళ్ళలో చదవటం, ఇంకెవరో చదివి పెట్టినవి వినడం, సినిమాగానో, సీరియల్‌గానో తీస్తే పుస్తకం పక్కన పెట్టుకొని చదువుతూ ఆ సినిమానో, సీరియలో చూస్తూ ఆస్వాదించడం. ఇలా పుస్తకం రకరకాల అవతారాలతో నేడు మెప్పిస్తోంది.

ఇక ఏదైనా నేర్చుకోవాలంటే, అది మన మాతృభాష వాహికగా నేర్చుకోవటం సులువని ఎన్నో పరిశోధనలు తేల్చాయి. bit.ly/2JHqk1o లింకులో ఉన్న యునెస్కో వారి “మదర్ టంగ్ మ్యాటర్స్: లోకల్ లాంగ్వేజ్ ఏజ్ ఎ కీ టు ఎఫెక్టివ్ లర్నింగ్ (మాతృభాషలు అక్కరకు వస్తాయి : ప్రభావవంతంగా నేర్చుకునేందుకు ప్రాంతీయ భాషలే ముఖ్యం)” పత్రంలో తెలిపిన విధంగా మాతృభాషలో అభ్యసించిన విషయం త్వరగా అర్థమవుతుంది, సులువుగా గుర్తుంటుంది, తిరిగి ఇంకొకరికి నేర్పాలన్నా, ఒప్పచెప్పాలన్నా, నేర్చుకున్నది ఆచరణలో పెట్టాలన్నా మాతృభాషలో నేర్చుకున్నదే ఎక్కువ గాఢంగా మన బుద్ధికెక్కుతుందని తెలుస్తోంది.

కానీ నేర్చుకునేందుకు అందుబాటులో ఉన్న అంశాలు దాదాపుగా ఇంగ్లిష్ లోనే ఉన్నాయి.

ఇది ఇబ్బంది పెట్టే విషయమో, ఆందోళన చెందాల్సిన విషయమో కాదు.

ఎందుకంటే తెలుగులో సమాచారాన్ని రూపొందిస్తే అందుకు తగ్గ మార్కెట్ ఉందన్న విషయాన్ని కాస్త ఆలస్యంగా వాణిజ్య వ్యాపార సంస్థలు, విషయ సమాచార రచయితలు తెలుసుకున్నారు.

అమెజాన్ ప్రైమ్ లో తెలుగు భాషా సినిమాలు/సీరియళ్ళు మాత్రమే కాదు, ప్రాచుర్యమున్న ఇతర భాషా దృశ్యకాలకు తెలుగు ఉపశీర్షికలు అందుబాటులో ఉన్నాయి. యూట్యూబ్ తెరిచి చూస్తే వంటలు చేసి చూపించే వీడియోలు, సినిమా సమీక్షల వీడియోలు, యాత్రాస్థలాల వివరణ, వ్యాపార మెళకువలు ఇలా చాలా అంశాల మీద తెలుగులో సమాచారం విపరీతంగా వస్తోంది. ఐదేళ్ళ క్రితమే రోజుకు కనీసం ఇరవై షార్ట్‌ఫిల్మ్‌లు యూట్యూబ్ వేదికగా విడుదలయ్యాయి. ఇప్పుడీ సంఖ్య వందల్లో ఉంది.

కానీ ఇప్పుడున్న సమాచారానికి వేల రెట్లు ఎక్కువ సమాచారం అందుబాటులోకి రావాలి.

ముఖ్యంగా ఎవరైనా నేర్చుకోవడానికి అనువుగా ఒక



నూర్‌బాషా రహంతుల్లా
6301493266

# ఇకపై తెలుగు మాధ్యమంలో చదువులుంటాయా?

తెలుగు మాధ్యమంలో చదువుకు, ఉపాధికి ఏ పార్టీ అయినా హామీ ఇచ్చిందా? తెలుగుదేశం, వైసిపి పార్టీలు రెండూ కూడా ప్రాథమిక విద్యను ఇంగ్లీషు మీడియానికి మార్చుతామని, తెలుగును ఒక సబ్జెక్టుగా మాత్రమే ఉంచుతామని తమ మ్యానిఫెస్టోలలో ప్రకటించాయి. కానీ ప్రాథమిక విద్యను తెలుగు మాధ్యమంలో ఉంచి ఇంగ్లీషును ఒక సబ్జెక్టుగా మాత్రమే నేర్పాలని తెలుగు భాషాభిమానులు కోరుతున్నారు. మన రాష్ట్రంలో పోయిన సంవత్సరం 9వేల ప్రాథమిక పాఠశాలల్ని ఇంగ్లీష్ మీడియంలోకి మార్చారు. ఈ సంవత్సరం మిగిలిన 40వేల పైచిలుకు ప్రాథమిక పాఠశాలల్ని ఆంగ్లమీడియంలోకి మార్చబోతున్నారు. ఇకమీదట అన్నీ ఆంగ్లమాధ్యమ పాఠశాలలే ఉంటాయి. ఎందుకంటే విద్యార్థుల తల్లిదండ్రులు ఆంగ్ల మాధ్యమంపై మక్కువ చూపుతున్నారట. ఈ ఒక్క కారణం చూపుతూ ఇప్పటిదాకా కొనసాగిన తెలుగు మాధ్యమాన్ని మూల దశలోనే లేకుండా తీసిపారేస్తున్నారు. బ్రతుకుతెరువుకు పనికివచ్చే వృత్తి విషయాలను తెలుగులో బోధించకుండా కవిత్వాలు పద్యాలు కథలు ఉండే తెలుగును ఒక సబ్జెక్టుగా మాత్రమే బోధిస్తారట. విద్యార్థులకు అటు తమ భాషను రానివ్వకుండా, ఇటు స్వేచ్ఛగా అనుమానాలు నివృత్తి చేసుకోనివ్వకుండా ఇదేమి చదువు ? ఇది పిల్లల మాతృభాషను మార్చటం కాదా ? మరో భాషలోకి వలస తీసికెళ్ళటం కాదా?

సివిల్స్‌లో సత్తాచాటిన తెలుగు తేజాలకు సన్మానం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆదేశించారు. ఇది మంచి సంప్రదాయమే. కానీ తెలుగులోనే డిగ్రీ దాకా చదివి, తెలుగు మాధ్యమం లోనే సివిల్స్ పాసైన అభ్యర్థులకు ఘనసన్మానం చెయ్యాలి. తెలుగు మాధ్యమం ద్వారా పరీక్షల్లో నెగ్గే పద్ధతుల్లో నైపుణ్యశిక్షణ ఇప్పించాలి. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ప్రోత్సాహకాలు, రిజర్వేషన్లు ఇవ్వాలి.

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా ఇంకా దేశభాషలకు స్వాతంత్ర్యం రాలేదు. మాతృభాషలో విద్య ఉంటే, స్వరాజ్యం ఎప్పుడో వచ్చేది అన్నారట గాంధీజీ. భాషా చాతుర్యం ఉంటే ఎంతటి క్లిష్టమైన వ్యవహారాలనైనా అవలీలగా పరిష్కరించుకోవచ్చు. చెప్పాలనుకున్న విషయాలు సాఫీగా చెబుతూ నదీ ప్రవాహంలా ముందుకు సాగేది మాతృభాషే. ప్రపంచ భాషలను శాసిస్తున్న ఆంగ్లం కూడా ఎన్నెన్నో పరభాషా పదాలను తనలోఇముడ్చుకొని నేడీ రూపం తీసుకొంది. ఇంగ్లీషు ఎప్పటికప్పుడు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఇముడ్చు కోవటమేకాక విశ్వవ్యాప్తంగా విద్యాలయాలను సమకూర్చుకొని విద్యార్థులకు నేర్పుతూ ప్రపంచ భాషగా ఎదిగింది. నాలుగు మాటలు ఇంగ్లీషు కలవకుండా తెలుగులో మాట్లాడుతున్న పరిస్థితి నేడు మనకు లేదు.

మన పిల్లలు పై స్థాయిలోకి వెళ్లడానికి, బాగా చదవడానికి ఇంగ్లీషు మీడియం చదువులే మంచివన్న అభిప్రాయానికి తల్లిదండ్రులు, ప్రభుత్వాలు వచ్చేశాయి. ఇక్కడి భాషతో ఇక్కడే బతకవచ్చున్న భరోసా ఎప్పుడు ఏర్పడుతుంది? మాతృభాష బువ్వ పెడుతుందన్న నమ్మకం ఎలా కుదురుతుంది?

**ఇంట్లో తెలుగు – బడిలో ఇంగ్లీషు**

మనిషి మాతృభాషలో ఆలోచిస్తాడు. మన ఊహకూ, కాల్పనిక శక్తికీ, నూతన సృజనకూ మూలం మాతృభాషే. మాతృభాషగా తెలుగు మన ఇళ్ళల్లో ఇంకా బ్రతికే ఉంది. "ఇంట్లో తెలుగు–బడిలో ఇంగ్లీషు" లా ఉంది మన జీవితం. మన పిల్లలకు నేర్పే చదువు కూడా తెలుగు మాధ్యమంలోనే ఉండాలని కొందరు అడుగుతున్నారు.

మాతృభాషను విస్మరించి పరభాషకు పట్టం ఎందుకు కడుతున్నారు అంటే ఉద్యోగాలు పరభాష లోనే దొరుకుతున్నాయి కాబట్టి. మన పిల్లలకు మాతృభాషలో కనీసం ప్రాథమిక విద్య లేకపోవడంవల్ల పిల్లల్లో సృజన పోయింది. అందుకే చాలామంది ఇంగ్లీషు మీడియంలో చదివిన యువకులు, నాయకుల పిల్లలు తెలుగులో తప్పులు మాట్లాడుతున్నారు. మన దేశంలో నేడు 60 శాతం విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో చదువుకుంటున్నారు. ఎన్నో ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలు ఆంగ్లంలోకి మారాయి. ప్రజలు కూడా ఈ మార్పును కోరుకుంటున్నారు. ఎందుకంటే తెలుగు మాధ్య మానికి ఎటువంటి ప్రోత్సాహకాలు లేవు. ఆంగ్లమాధ్యమం వల్ల కొందరు విద్యార్థులకు విదేశాలల్లో ఉద్యోగాలు దొరకవచ్చేమో కానీ, రాష్ట్రప్రజల భాషా సాహిత్యాల భవిష్యత్తును అది నాశనం చేస్తుంది. విద్యార్థులు కూడా పరభాషా మాధ్యమం వలన తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. న్యాయం, వైద్యం, ఇంజినీరింగ్, భౌతిక రసాయన శాస్త్రాలన్నీ తెలుగులో నేర్పగలగాలంటే మాతృభాషలోనే ఆ సాంకేతిక సమాచారమంతా లభించేలా పదసంపద ఎప్పటికప్పుడు పెరగాలి. ఇందుకుగాను తేలికగా అర్థమయ్యే ఇంగ్లీషు పదాలను కూడా తెలుగు

ఆచార్య పులికొండ సుబ్బాచారి
9440493604

# తెలుగు జానపదభాష ప్రభావాలు, పరిణామాలు

'సాహిత్యంలో పరిణామాలు త్వరగా వస్తాయి కాని భాషలో పరిణామాలు చాలా ఆలస్యంగా వస్తాయి. అంటే భాషలో మార్పులు రావడానికి చాలా కాలం పడుతుంది సాహిత్యంలో వచ్చినంత త్వరగా రావు' అని ఒకప్పుడు భాషావేత్తలు చెప్పేవారు. కాని నేటి పరిస్థితులు అలా లేవు. భాషలో పరిణామాలు కూడా చాలా వేగంగా వస్తున్నాయి అని చెప్పవలసిన పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జానపద భాషలో నేటి కాలంలో వస్తున్న పరిణామాలు ఎలా ఉన్నాయి. వాటికి కారణాలు ఏమిటి అని ఇక్కడ పరిశీలించే ప్రయత్నం చేస్తున్నాను.

జానపద భాష ఏది అనేది చాలా పెద్ద ప్రశ్న. దీన్ని తేల్చడం అంత తేలిక కాదు. ఎందుకంటే జానపదులు ఎవరు అని తేలిస్తే కాని జానపద భాష ఏది తేల్చి చెప్పడం కుదరదు. జానపదులు ఎవరు అనే దానిపైన చాలా పెద్ద సిద్ధాంత చర్చ జరిగింది. అటు వైపు వెళితే సమయం అంతా అక్కడే సరిపోతుంది, అక్కడికి వెళ్ళడం లేదు. కాని చాలా క్లుప్తంగా ఇక్కడ నాలుగు మాటలు చెబితే కాని ముందుకు నడవడం కుదరదు. తెలుగులో ఈ పని తొలిసారిగా ఆచార్య రామరాజుగారు చేసారు. మౌఖికంగా లభించే సాహిత్యాన్ని ఏమనాలి అనే సందర్భంగా చాలా విస్తృతమైన చర్చే చేసి అప్పటికి వేరు వేరు పండితులు వాడే వేరు వేరు పదాలన్నింటిని పరిశీలించి జానపద సాహిత్యం అనాలి అదే అన్నింటికన్నా సరైన పారిభాషిక పదం అని తేల్చారు. దాన్ని నేనూ అంగీకరిస్తాను. ఇక ఎవరు జానపదులు అని చెప్పడానికి కేవలం పల్లెల్లో ఉండే వారే జానపదులు అని అనడం కుదరదు నగరంలో ఉండే వారిలో కూడా జానపదులు ఉండవచ్చు అని చెప్పారు. అలాగే పల్లెలో కూడా పండితుడు ఉండవచ్చు నన్నారు. మరి జానపదులు అని ఎవరిని చెప్పాలంటే జానపద మనస్తత్వం ఉన్న వారినే జానపదులు అనాలి అని చెప్పారు. దీనిపైన కూడా ఇంకా పెద్ద చర్చ జరగడానికి వీలుంది. జానపద మనస్తత్వం అంటే ఏది అని చెప్పాలంటే తిరిగి పెద్ద చర్చే జరగాలి.

మన వద్ద సంగతి ఇలా ఉండగా పాశ్చాత్యులలో కూడా who are folk అనే విషయంలో పెద్ద చర్చే జరిగింది. చివరికి అలన్ డండెస్ చేసిన నిర్వచనాన్ని అన్ని దేశాలలో అంగీకరిస్తున్నారు. చాలా క్లుప్తంగా దాన్ని ఇక్కడ చెబితే "కొన్ని సామాన్యలక్షణాలుండి తమదైన సంస్కృతి సంప్రదాయాలు తాము కలిగి ఉండి దీర్ఘ కాలంగా ఉన్న ఏ సామాజిక సమూహాన్నైనా జానపదులు అని అనవచ్చు" అని చెప్పారు. దీని ప్రకారం సంప్రదాయ సామాజిక సమూహాలు జానపదులు అవుతాయి. తాత్కాలిక అవసరాలకోసం ఒక చోట చేరిన ఏర్పడిన సామాజిక సమూహాలు జానపదులు అనే నిర్వచనం కిందికి రారు. ఈ నిర్వచనం ప్రకారం ఎవరు జానపదులు కారు? అనే పెద్ద ప్రశ్న ఉదయించింది. తర్వాత తర్వాత దీనికి కొన్ని పరి మితులు ఏర్పరచారు తర్వాతి శాస్త్రజ్ఞులు. కాగా ఇప్పుడు జాన పదులు ఎవరు అనే చర్చ ఎక్కడా జరగడం లేదు. అది గతార్థం అయింది. పై నిర్వచనాన్నే అత్యధికులు అన్ని దేశాలలో పాటిస్తున్నారు.

ఇక జానపద భాష అనగానే ఇప్పటిదాకా తెలుగులో మనకు అవగాహన ఉన్నదాని ప్రకారం గ్రామీణ జీవితం గడిపే వారు, వివిధ వృత్తులలో ఉన్నవారు, విద్యావంతులు లేదా అధిక విద్యా వంతులు కాని వారు అనే భావన ఉన్నది. తెలుగులో జానపద సాహిత్య పరిశోధన చేసినవారు ఇలాంటి సామాజిక సమూహాలనుండే సాహిత్యాన్ని సేకరించారు. దీనికి ఒక ప్రమాణంగా గ్రహించిందే మంటే, మౌఖిక సాహిత్యాన్ని సృజించే వారు జానపదులు అనే ఒక ప్రమాణరేఖ ఉంది. సేకరించి పరిశోధించిన సాహిత్యమంతా ఇలాంటి మౌఖిక సాహిత్యమే. దీన్నే జానపద సాహిత్యంగా నేటికీ అంగీకరించి పరి శోధనలు సాగుతున్నాయి.

లిఖిత సాహిత్య పరిచయం లేనివారు అలాంటి చదువులు చదువుకోని వారు జానపదులు అనే ఒక ప్రమాణ రేఖ కూడా ఉంది. ఇక్కడ విద్య అనేదానికి నేను విస్తృతమైన అర్థంలో గ్రహిస్తాను. జానపద శాస్త్రంలో నిరక్షరాస్యులు illiterate అనే పదాన్ని అంగీకరించరు. వారు non-literate అనే అభివ్యక్తిని వినియోగిస్తారు. దాని అర్థం ఏమంటే ఒక భాష మాట్లాడేవారు ఎవరూ నిరక్షరాస్యులు కారు. అక్షరాలు రాయడం తెలియని వారు ఉండవచ్చు కాని అక్షరాలు తెలియనివారు ఉండరు అని దీని అర్థం. అంటే జానపద శాస్త్రం ప్రకారం ఒక భాష మాట్లాడే వారు అందరూ అక్షరాస్యులే అని అర్థం. అక్షరాలు రాయడం అంటే లిపి తెలియనివారు అనే అర్థంలోనే వారిని చూచి నాన్ లిటరేట్స్ అనే పదాన్ని వారికి వినియోగిస్తారు. ఇక విద్య అంటే ఇక్కడ ఉన్న అవగాహన కూడా వేరే. కేవలం తరగతులు డిగ్రీలు పొందేదే విద్య అనే భావన ఉంది. కాని ప్రతి పని ఒక విద్య అని ప్రతి జీవన విధానం ఒక విద్య అని జానపద శాస్త్రం భావిస్తుంది. ప్రతి చేతి వృత్తి దాన్ని నేర్చుకోవడం దాన్ని చేయడం ఒక విద్యే. వ్యవసాయం ఒక విద్య వడ్రంగం ఒక విద్య. వంట గృహనిర్వహణ ఇలా అన్ని రకాల పనులు జీవన విధానాలు కూడా విద్యలే. దీన్ని సాంఘిక శాస్త్రాలు దాదాపు అన్నీ అంగీకరిస్తాయి. కాగా మామూలు అవగాహనలో ఉన్న విద్యని దృష్టిలో ఉంచుకొని జానపదులను విద్యలేని వారు అని చెప్పడం కుదరదు. ఔపచారికమైన తరగతులు చదవనివారు అని చెప్పవచ్చు.

గుండె లోతుల్లోంచి వచ్చేదీ, మనసు విప్పి చెప్పగలిగేదీ 'అమ్మనుడి'లోనే

డా॥పి. శివరామకృష్ణ (శక్తి)
94414 27977

# సాహిత్యం, సమాజం, సాధికారిత 'గేర్లు మార్చాలి'

ఉద్యోగులకు ప్రజలకు కావలసిన చదువు చెప్పే స్వతంత్రం లేదు. బానిస చదువులు చదివిన వాళ్ళకు ప్రజల చదువుమీద ఆసక్తి లేదు. బూర్జువా చదువులు చెపుతూ విప్లవాల గూర్చి కొందరు గర్జిస్తుంటే, సాహిత్యసభలలో కొందరు పరవశిస్తున్నారు. ఇటువంటి మాయజలతారుసోకులతో మురిపిస్తున్న ఉత్సవ విగ్రహాలనుండి బతుకుతెరువులకు మూలాధారాలైన మూలవిరాట్టులు జానపద వాంగ్మయం, కళలను నిలబెట్టుకోవాలి. పారిశ్రామికవిప్లవం తరువాత ఉత్పత్తిసాధనాలన్నీ పెట్టుబడి దారుల వశమౌతున్న తరుణంలో, ప్రపంచ కార్మికులారా ఏకం కండి అని పిలుపునిస్తే, నేడు సుస్థిర అభివృద్ధి కోసం, వికేంద్రీకరణ ద్వారా ఉత్పత్తి సాధనాలను సొంతం చేసుకోడానికి ఉద్యమించాలి.

మార్క్సిస్ట్ విమర్శకుడు త్రిపురనేని మధుసూదనరావు(తిమరా), తెల్లవాళ్ళు రాకముందు గల తెలుగు సాహిత్యం, సంస్కృతిని గూర్చి వివరిస్తూ 'మొత్తం సాహిత్యం మీద మౌఖిక సాహిత్య ప్రభావం బలంగానే ఉంది' అని నొక్కి చెపుతూ, నాటి శృంగారచర్చలు స్త్రీ విముక్తి ఉద్యమంగా పరిణమించేవి అంటారు. తెల్లవాళ్ళ విద్య, ఉద్యోగాలు మనలను ఎలా బానిసలను చేసాయో, లిఖిత (రాత) సాహిత్యం ఎలా ప్రజలకు దూరం కాసాగిందో వివరిస్తారు.కవితా విప్లవాలలో జానపద వాంగ్మయం చేర్చకపోవటాన్నిదుయ్యబడతారు. కొడవటిగంటి ఈ పరిణామాలకు నిరుత్సాహ పడతాడు. కానీ యానాది రాఘవయ్యగారు ఈ పరిణామాలగూర్చి విస్తృతంగా రాయ టమేకాక, గిరిజనుల విముక్తికి తనజీవితాన్ని అంకితం చేసారు.

'జానపద వాంగ్మయంలో తెలుగు స్త్రీల సాహస పరాక్రమాలే కాక ప్రణయ జీవితంలో కూడా స్వేచ్ఛా, మానవతా స్ఫూర్తి కనిపిస్తాయి (107) పదకవిత్వం పాలక వర్గాల కవిత్వం కాగా, సంస్కృతీకరణ దాస్యం లేదుకాబట్టి జానపదకవిత్వం సూటిగా వచ్చింది... మొత్తం సాహిత్యం మీద మౌఖిక సాహిత్య ప్రభావం బలంగానే ఉంది'.

(నాయకరాజుల కాలంలో) 'కుల సంబంధాలలో దూరం తగ్గిపోయింది. స్త్రీ పురుష సంబంధాలలో కొంత స్వేచ్ఛా, శృంగార సమస్యల బహిరంగ చర్చ కనిపిస్తుంది' (186) 'మధ్యలో వలస వాదులు వచ్చి మొత్తం సామాజిక వ్యవస్థను కంపింప చేయకపోతే స్వేచ్ఛాభోగ ఉద్యమం స్త్రీ విముక్తి ఉద్యమంగా పరిణమించేది'.(182) అంతేకాదు 'లేఖనప్రక్రియను మాత్రమే కవితా విప్లవాలకు చోదక శక్తిగా చెప్పటం అర్థరహితం.లేఖనప్రక్రియ కవిత్వం కోసం పుట్టదు. శారీరక మానసిక శ్రమవిభజన నుంచి ఏర్పడుతుంది'.(74.) లిఖిత, జానపద సాహిత్యాల పాత్రను,హద్దులను, ప్రత్యేకతలను స్పష్టం చేస్తారు.

'ప్రజాస్వామ్యం పేరుతో బూర్జువా నియంతృత్వాన్ని అభ్యుదయ వాదం సమర్థించింది. మధ్యే మార్గంగా సంస్కరణ వాదాన్ని చేపట్టటంతో అవకాశ ధోరణులు ప్రబలం అయ్యాయి. 'The bourgeoisie has stripped off its halo hither to honored and looked up to reverent awe. It has converted physician the priest, the poet, the man of science into its paid wage laborer Ñ.(Marx - Engels; Manifesto) సాహిత్యం అమ్మకపు సరుకుగా మారిపోయింది.కళవ్యాపార కళగా మారిపోయింది. వెన్నెముక లేని మధ్యతరగతి జీవితం సాహిత్యంలోకి ప్రవేశించిది. 117.వాళ్ళు (నవలా రచయితలు) వ్యావహారిక భాష దగ్గరికి తీసుకరావటంకాక, వ్యావహారిక భాషనే సాహిత్య భాషగా మార్చారు. తెలుగు ఇంగ్లీష్ పదాల కలయిక, వాక్య నిర్మాణం లో ఇంగ్లీష్ వాక్యనిర్మాణ పద్ధతులను ప్రవేశ పెట్టి వ్యావహారిక భాషను ప్రజలకు దూరం చేసారు...(118, సాహిత్యంలో వస్తుశిల్పాలు. త్రిపురనేని మధుసూదనరావు. 1997)

కొడవటిగంటి కుటుంబరావుకూడా ఇటువంటి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ నిరుత్సాహపడతాడు ('పల్లెటూళ్ళలో జనం నిత్యజీవితంలో వాడే ప్రయోగాలూ పదజాలము తెలియని పేరుపడ్డ రచయితలు చాలామందిమి ఉన్నాం. మధ్య తరగతి మిధ్యా ప్రామాణిక భాష వొకటి ఆధిపత్య భాషగా స్థిరపడటం మొదలైంది. ఈ కాలపు అభ్యుదయ సాహిత్య కారులు రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల మీద దృష్టి పెట్టినంతగా భాషమీద దానిగతి తార్కికతమీద దృష్టి పెట్టలేదు. 61.

విప్లవాల సంగతి అటుంచి చిన్న చిన్న సంస్కరణలను కూడా సాహిత్యం చెయ్యలేదు. జీవితం దిగబెరుకుతున్నప్పుడు, సాహిత్యం ఎగబెరకదు'. 96.ప్రజాసాహితి కొ.కు శతజయంతి ప్రత్యేక సంచిక. 2009)

యానాది రాఘవయ్య గారు బ్రిటిష్ దమన, దండ నీతి బలహీన వర్గాలను ఎలా బలితీసుకున్నాయో 'యానాది'లో చిత్రిస్తారు. ఇది ఎవరి తప్పు అని నిలదీస్తారు. ('బ్రిటిష ప్రభుత్వం మన అనాది నీతులను మంటగలిపి కొత్త నేరాల జాబితా మనకు అంటగట్టినప్పటినుండి, ప్రతిదీ నీదా, నాదా అనే గీటురాతికి లోబడవలసి వచ్చింది. ఎవరూకష్టించి పండించని చెరువు చేపలు, కప్పుతుంగలు, అడవి కట్టెలు, సవకచెట్ల తోపులు, పోరంబోకుల ఫలితాలు, ఈ పంచాయతీరాజులు రాకమునుపు పేద సాదా అనుభవించు చుండిన

సన్నిధానం నరసింహశర్మ
9292055531

# నవయుగ వైతాళికుడు
# కందుకూరి వీరేశలింగం స్ఫూర్తి ఇప్పటికీ అవసరమే!



కందుకూరి వీరేశలింగంగారు, భార్య రాజ్యలక్ష్మిగారు

బాల్య వివాహాలు ఇప్పుడు జరగడంలేదు నిజమే! వాటికి వ్యతిరేకంగా వర్తమానకాలంలో ఉద్యమం అక్కరపడదు. స్త్రీ పునర్వివాహాలు ఇప్పుడు సమస్యకాదు. దాని గురించి ఉద్యమం నేడక్కర పడదు. ఇందువల్ల వీరేశలింగంం ప్రబోధాలు స్ఫూర్తి నేటికి అవసరం లేదనుకుంటే – అది పాక్షిక ఆలోచనా సంకుచితత్వమే అవుతుంది. కందుకూరి వీరేశలింగం పంతులుగారి కాలాన్ని భావించుకుని ; నాటి ప్రధాన సమస్యలైన వాటిని ఎదుర్కోడంలో ఆయన ఆరాటాలూ పోరాటాలూ, నమ్మినవాటి పట్ల కుదురుతలపులు తలచుకొంటే ఒడలు జలదరిస్తుంది. చేతులెత్తి దండం పెట్టాలనిపిస్తుంది.

ప్రజల్లో ఛాందసులు బానిస తలంపులు ; మత పీఠాధిపతుల గిరి గీసుకుని గుండ్రంగా తిరిగే మౌఢ్యాలు, ముందు మేలు చూపే వ్యవస్థలో కొందరు ధర్మశాస్త్రాలకు వక్రభాష్యాలు చేసే ధోరణులు; కొత్తలకు స్వాగతమెత్తడంలో సమకాలీన ప్రాపంచిక జీవన దృక్పథాలనుచూసుకోకపోవడం – ఇటువంటి ఒకానొక సామూహిక వ్యతిరేక వాతావరణంలో ఆయన ప్రణాళికాబద్ధ క్రియాత్మక సమర పాత్ర ఆషామాషీ కాదు;

ఓరోరీ జంగమా వీరేశలింగమా అని అంటూ దుమ్మెత్తి పోయడాలుండేవి. పాడయిపోయిన వాళ్లు ఆయన్ను పాడైపోతున్న వాడిగా భావించడం. అల్ప సంఖ్యాకులైన ఆనాటి ప్రగతిశీలురు ఆయనకు తోడ్పడుతుంటే వారిని నిరుత్సాహ పరచడం, భయపెట్టడం, వెలివేయడం. స్త్రీ పునర్వివాహాలు జరిపించేటప్పుడు కావళ్లతో మంచినీళ్ళు తెచ్చేవారినీ వారించడం. కందుకూరి ఇల్లాలు రాజ్యలక్ష్మమ్మగారే తానే గోదావరికి వెళ్ళి బిందెలతో నీళ్ళు తేవడం ఇటువంటివెన్నో జరిగాయి.

ముక్కుపచ్చలారని వారికి బాల్య వివాహాలు చేయడం వీరేశలింగాన్ని కలచివేసింది. స్త్రీ పునర్వివాహాల్ని ఆయన అంగీకరింపజేయడంలో ఆయనకు సంప్రదాయపు వ్యక్తిగా చెబితే తప్పులేదేమో.

ధర్మశాస్త్రాలు లోతుగా చదివి, కువ్యాఖ్యాన దురంధురుల్ని ఆ ధర్మశాస్త్రంలోని అంశాలనే ఎత్తిచూపి స్త్రీ పునర్వివాహాలు శాస్త్ర సమ్మతమని వాదించడంలో ఆయననైపుణ్యం పాండిత్య పునాది నుండీ పుట్టింది.

మనం ఇక్కడ ఓ అంశాన్ని గమనించాలి. వివాహ సంస్కరణ అంశాల్లో ఆయన ఏకకుల దృష్టి వుందనేది వాస్తవం. అయితే ఆ కులీనుల ఛాందసులతోనే ఆయన భావ సమరం సాగించినదీ గమనార్హం.

హిత సూచని విషయంలో కావచ్చు తనకన్నా ముందే రాయబడిన రంగరాజు చరిత్రను తొలి నవలగా చెప్పకపోవడం కావచ్చు. కొన్నిటిలో తాను ప్రథముడినని చెప్పుకోవడంలో కావచ్చు, సమాంతర సంస్కృతి ఆలోచించడంలో కావచ్చు, స్వాతంత్ర్య సమర సంబంధ జాతీయభావాల్లో కావచ్చు. భోగము వారి విషయంలో పద ప్రయోగ విషయంలో కావచ్చు. – పంతులుగారి పై నున్న విమర్శలు ఆలోచనీయాలూ ఆక్షేపణీయాలూ కావచ్చు. కానీ స్త్రీ విద్యా విషయంలో, స్త్రీ జన సముద్ధరణ విషయంలో దురాచారాల విషయంలో, అశాస్త్రీయ మౌఢ్యాల అంశాల్లో ఆయన సాగించిన సమరాలు అమరాలే! కాకినాడ పి.ఆర్.కళాశాలలో ఉద్యోగానికి దరఖాస్తు చేసిన అచ్చమైన బ్రహ్మసామాజికుడు, మచ్చలేని చరిత్రగల రఘుపతి వేంకటరత్నం నాయు

వై. ఇంద్రాణి
9246245909

# 1951 నుండి దేశంలో వయోజన విద్య-ఒక సమీక్ష

మనిషి సర్వతోముఖాభివృద్ధి సాధనలో విద్యది అత్యంత కీలక పాత్ర. ఒక దేశపు అభివృద్ధి, అభివృద్ధిని స్థిరపచడంలో విద్యది ప్రధాన పాత్ర. ఒక్కమాటలో భవ్య భవిష్యత్తుకు తిరుగులేని పెట్టుబడి విద్య. అభివృద్ధి చెందిన దేశాలు అక్షరాస్యతలో ముందున్నాయి, వెనుకబడిన దేశాల్లో నిరక్షరాస్యత ఎక్కువ కాబట్టి ఐక్యరాజ్యసమితి కూడా అభి వృద్ధి ప్రమాణాలలో అక్షరాస్యతను చేర్చింది. 15 దాటిన పెద్దలకు అందించే విద్యను వయోజనవిద్య అంటున్నాం. వయోజన విద్యకు అనేక నిర్వచనాలు.

చదువుకునే వయసులో అవకాశాలు పొందలేకపోయినవారు, ఇప్పుడు చదువుకోడానికి కల్పించే అవకాశం వయోజన విద్య అని చెప్పుకోవాలి. అక్షరనైపుణ్యాలనే కాక, వెనుకబాటుకు కారణాలు తెలుసుకుని, ఎదగడానికి ప్రయత్నించే సామాజికస్పృహను, అవసర మైనవారికి వృత్తినైపుణ్యాలు, జాతీయ విలువల పరిజ్ఞానాన్ని అందిం చేది వయోజన విద్య. వయోజన విద్య కేవలం అక్షరాస్యత మాత్రమే కాదు కాబట్టి దానిని అక్షరాస్యతంగా చెప్పవచ్చు. అందులో జీవన పర్యంత విద్య, నిరంతర విద్య, బడిబయటి పిల్లల విద్య, వెనుకబడిన వర్గాల వారికి కావలసిన విద్య, వీధిబాలలకు విద్య, కార్మికులు మొదలైనవారికి చెప్పే విద్య, అన్నీ కూడా భాగాలే. జాతిపిత నిరక్షరా స్యత దేశానికి కళంకం, నిర్మూలించి తీరాల్సిందే అని ఆనాడే పిలుపిచ్చారు.

**మన దేశంలో 1951 నుండి వయోజన విద్య - చారిత్రక నేపథ్యం :**

ప్రారంభంలో (1948)వయోజన విద్యను సామాజిక విద్య (సోషల్ ఎడ్యుకేషన్) లో భాగంగా భావించారు. తొలి కేంద్ర విద్యా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వయోజనులకు అందించే విద్య, వారిని విద్యావంతులను చేయడం మాత్రమే కాదు, సమగ్ర, సామాజిక అభివృద్ధి దిశగా చేసే ప్రయత్నం అన్నారు. జనబాహు ళ్యంలో ఉత్పాదకశక్తిని పెంచే ఆలోచనను రేకెత్తింపచేసేది వయోజన విద్య అన్నారు. సెంట్రల్ అడ్వయిజరీ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ః వారు సామాజిక విద్య భావనను ఆమోదించి, 1949 ఫిబ్రవరిలో జరిగిన 'కాన్ఫరెన్స్ ఆఫ్ ప్రావెన్షియల్ ఎడ్యుకేషన్ మినిస్టర్స్' లో చర్చించారు. 1949లో రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలన్న సూచనలు జారీ అయ్యాయి. సామాజికవిద్య మొదటి మూడు పంచ వర్ష ప్రణాళికలకాలంలో (1951-56, 1956-61, 1961-66) మంచి ఫలితాలనే సాధించింది. 3, 4 ప్రణాళికల కాలంలో చర్చల్లోకి వచ్చిన వయోజన కార్యనిర్వాహక విద్యా భావన, 4వ ప్రణాళికలో బలపడింది. 1969లో నేషనల్ బోర్డ్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, 1971లో డైరెక్టరేట్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్ ఏర్పాటు, నాన్ఫార్మల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ప్రారంభాలతో, ప్రోగ్రాం ఆఫ్ రూరల్ ఫంక్షనల్ లిటరసీ అసోసియేట్ అయ్యింది. దేశసమగ్రాభివృద్ధికి అత్యంత కీల కంగా భావించి 1978 అక్టోబర్ 2న ప్రాధాన్యతా కార్యక్రమంగా నేషనల్ అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం (ఎన్ ఏఇపి)ని ప్రారంభించారు. ఆర్థిక, సామాజిక, స్త్రీ పురుష అంతరాలను తగ్గించడంలో వయోజన విద్య చెప్పుకోదగ్గ పాత్ర పోషించగలదని, 1986లో నేషనల్ పాలిసీ ఆన్ ఎడ్యుకేషన్ (ఎన్ పిఇ) అవసరాన్ని నొక్కి చెప్పింది. 1992లో ప్రోగ్రాం ఆఫ్ యాక్షన్ (పి.ఒ.ఎ) లో నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్ (ఎన్ పి ఎ ఇ) ని ప్రకటించారు. దాని లక్ష్యమైన వంద మిలియన్లలో 1990కల్లా 15-35 వయసుగల 40 మిలియన్లు, 1995 కల్లా మరో 60 మిలియన్ల నిరక్షరాస్యులను చదివించడానికి కాలపరిమితిగల అంచెలవారి వయోజన విద్యా కార్యక్రమాన్ని ప్రకటించారు. ఈ ఎన్ పి ఎ ఇ ప్రకారం రూరల్ ఫంక్షనల్ లిటరసీ ప్రోగ్రాం, స్టేట్ అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం (ఎస్.ఎ.ఇ.పి), ప్రోగ్రాం ఆఫ్ అసిస్టెన్స్ టు వాలంటరీ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని భావించారు.

**నేషనల్ లిటరసీ మిషన్ 1988 :**

సాక్షరత సాధనకు, 1988 మే 5న నినేషనల్ లిటరసీ మిషన్ (ఎన్. ఎల్.ఎం.) ను ప్రారంభించారు. దీనిని నేషనల్ పాలసీ ఆఫ్ ఎడ్యుకేషన్ 1986, నేషనల్ అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంల లోటు పాట్లను పరిశీలించి, దిద్దుబాట్లతో రూపొందించారు. ఈ కార్య క్రమంలో 100 మిలియన్ల పూర్వ లక్ష్యాన్ని 80 మిలియన్లకు కుదిం చారు. 1990 నాటికి 30 మిలియన్ల, మిగిలిన 50 మిలియన్ల నిరక్షరాస్యులను 1995కల్లా అక్షరాస్యులను చేయాలి. లక్ష్య సాధనకు, కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖలోని డిపార్టమెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్లో, స్వయం ప్రతిపత్తితో నినేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ (ఎన్ఎల్ఎంఎ)ని 1988 జూన్ లో ప్రారంభించారు. మాస్ ప్రోగ్రాం ఆఫ్ ఫంక్షనల్ లిటరసీ (ఎంపిఎఫ్ఎల్), రూరల్ ఫంక్షనల్ లిటరసీ ప్రోగ్రాం, (ఆర్.ఎఫ్.ఎల్.పి), స్టేట్ అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం వంటి కార్యక్రమాలను ఎన్ఎల్ ఎం చేపట్టింది.

అభ్యసన బోధనాసామగ్రి, విధివిధానాల రూపకల్పన, సిబ్బం దికి శిక్షణ, అధ్యయన మూల్యాంకనలు, ప్రయోగాలు, పరిశోధన, సాంకేతిక, విద్యా వనరుల సహకారాన్ని అందించడంకోసం **స్టేట్ రిసోర్స్ సెంటర్స్ (ఎస్.ఆర్.సి.)** లు ఏర్పడ్డాయి.

1988-89 సంవపలో టోటల్ లిటరసీ క్యాంపేన్ (టిఎల్సి) ను, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల నేషనల్ సర్వీస్ స్కీమ్

డా. వి. నాగరాజ్యలక్ష్మి
9394113848

# మాత్సర్యభావోన్మత్తులలో సౌమనస్యం నింపగల "వేమ" శతకం

"లోకులు బాకులు దూసిన
నాకేమని సత్యమనుచు నమ్మినదానిన్
వాకొను సుస్థిరధైర్యము
నాకొసగుమునిన్ను నమ్మినాడను వేమా!"

తాను దర్శించిన సామాజిక సత్యాన్ని నిర్భీతితో వెల్ల డించిన సమాజాభ్యున్నతిని కవిత ద్వారా కాంక్షించిన వేమన వ్యక్తిత్వ వైభవాన్ని కవిత్వ రచనకు ఆదర్శంగా భావించి, అనుసరించి కొండవీటి వేంకటకవి రచించిన "త్రిశతి" లోని బుద్ధ, వేమ, గాంధి శతకాలలో ద్వితీయ శతకం 'వేమ'.

మహావక్తగా, ప్రాచీనకావ్య పరిష్కర్తగా, సరస మిమర్శ కుడిగా, ఆదర్శ అధ్యాపకుడిగా, సత్కావ్య నిర్మాతగా శతక కర్తగా తెలుగు సాహిత్యనందనోద్యానంలో పరిమళాలను ప్రసరింప చేసిన కవిరాజు కొండవీటి వేంకటకవి.

"కావ్య నాటకాది బహురూప వాఙ్మయశాఖలను నవరస సంభరితంగా నిర్మింప సమర్థుడయినవాడు కవిరాజు" అని రాజ శేఖరుని కావ్యమీమాంస పేర్కొంటుంది. ఇబ్బడిముబ్బడిగా కవితలు పండించిన విద్వత్కవులు తెలుగుగడ్డపై పలువురుం డవచ్చు. కానీ అధీతి బోధాచరణ ప్రచారాలపట్ల సార్థకమైన సమన్వయం సాధిం చినవారు అరుదు. ఈ నాల్గింటికి సముచితమైన సమన్వయం కుదుర్చుకొని సాహిత్యసేవచేసి చరితార్థులైన విద్వత్కవులలో కొండవీటి వేంకటకవి అగ్రగణ్యులు. వీరి కవితావ్యవసాయం నిత్య ప్రవర్ధమానం అయింది. కర్షకా! హితబోధ, చెన్నకేశవశతకం, భాగవతులవారి వంశావళి, ఉదయలక్ష్మీ నరసింహతారావళి, భావనారాయణ చరిత్ర, దివ్యస్మృతులు, త్రిశతి, నెహ్రూ చరిత్ర మొదలైనవి వీరి కవితామాగాణంలో పండిన బంగారు పంటలు. లోక ప్రచారకుల బూటకాలను మొగమాటం లేకుండా రచ్చకీడ్చిన వేమన రచనా ప్రభావంతో వేంకటకవి రచించిన శతకం 'వేమ' శతకం.

సంస్కృతంలో భర్తృహరి సుభాషితత్రిశతి నీతి, శృంగార, వైరాగ్య శతకాలతో కూడిన శతక త్రిశతి. మత మహామారి దంష్ట్రల, మాత్సర్య భావోన్మత్తులను నిరసించి సౌమనస్యాన్ని జనులకు అలవర చాలని, వర్ణాశ్రమాచారాలను ఎదిరించి హేతువాద దృక్పథాన్ని పెంపొందించాలని కలాన్ని ఆయుధంగా చేపట్టిన వేంకటకవి తమ లక్ష్య సాధనను 'త్రిశతి'లో సమరంగా నిర్వర్తించారు. ఈ కృతిని ప్రముఖ సంఘ సంస్కరణాభిలాషి అయిన శ్రీ పాములపాటి బుచ్చి నాయుడుగారికి అంకిత కావించటం కవి రచనాలక్ష్యానికి ధీటైన తార్కాణం.

సాంఘిక దౌష్ట్య వృత్తిని అఖ్ఖాకమొనర్చ సమకట్టిన సాంఘిక విప్లవ యోధుడు యోగివేమన వేంకటకవికి సందేశకర్త. శతకం ఆంధ్ర భాషా వ్యక్తిత్వాన్ని నిలబెట్టగల విశిష్ట ప్రక్రియ. ఆత్మాశ్రయాను భవాలను ప్రత్యక్షంగా వినిపించటానికి వీలు కల్పించిన ప్రక్రియ తెలుగునాట, తెలుగువారి నోళ్ళలో పుట్టి, తెలుగుజాతి సంస్కృతిని ప్రతిఫలించే సుభాషితాల సౌందర్యాలను సామెతల సోయగాలను, నానుడుల, లోకోక్తుల విలాసాలను పదిలంగా భద్రపరచి భావి తరాలకు అందించటానికి అనుగుణమైనది శతక ప్రక్రియ. సాంఘిక విప్లవానికి తేటతేట ఆటవెలది ఛందస్సును వాహకంగా స్వీకరించి వేలకొలది పద్యరత్నాలను తెలుగుజాతికి అందించిన వేమన ఆద ర్శంగా వేంకటకవి ఆటవెలదులలో ముచ్చటగా రచించిన త్రిశతిలోని 'వేమ' శతకం బహుధా ఆదరణీయం.

వేమన జీవితగాథను వేమన బోధనలోని ప్రధానాంశాలను ఈ శతకంలో వేంకటకవి వర్ణించారు. కవి ఆకాంక్షించిన వినూత్న సమాజావిష్కరణ మార్గదర్శక సూత్రాలకు అందమైన ఆకృతి 'వేమ' శతకం.

*"కులబలమ్ము పుంజికొనువేళ జనియించి*
*పైకులాల టెక్కు బాఅద్రోలి*
*బీదబిక్కి కింత విన్నాణముంగూర్చి*
*నేర్పితీవు పజ్జనిలువ వేమ" – 6 ప*

సమాజంపై కులభేదం తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్న కాలంలో జన్మించినా తన సాహసోపేతమైన బోధనలతో అగ్రవర్ణాల దురహంకారానికి అడ్డుకట్టవేసి బీదబిక్కి జనులకు విజ్ఞానాన్ని పంచిన మహనీయుడు వేమన అని తన అంతరంగంలో గూడుకట్టుకున్న గౌరవభావాన్ని ప్రకటించారు వేంకటకవి.

ప్రజాకవి వేమన జనులను అజ్ఞానాంధకారంనుండి జ్ఞాన చైతన్యందిశగా నడిపించటానికి కవితామార్గాన్ని ఎంచుకున్నాడు. నిరక్షరాస్యుల హృదయాలలో విజ్ఞానవీచికలను ప్రసరింపచేయటానికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ammanudi+June+2019**

* * *